క్లుప్తంగా

జగన్ మళ్లీ సీఎం కావాలని..



టెంకాయలు కొడుతున్న కార్యకర్తలు

మద్దికెర: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మే రెండో సారి సీఎం కావాలని, కంగాటి శ్రీదేవి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని మండల పరిధిలోని పెరవలి గ్రామంలో శ్రీరంగనాథస్వామికి శనివారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తిమ్మయ్య, నాయుడు 101 టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కారుమంచి మల్లికార్జున, కో ఆప్షన్ సభ్యులు బీబీ, మండల కన్వీనర్ వెంకటేశులు, భరత్‌రెడ్డి, చౌడప్ప, సుబ్బయ్య, నబిరసూల్, వాసు, శేఖర్, రంగడు, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీలో అవకతవకలపై విచారణ



విచారణ చేస్తున్న ఎపిసి విజయ జ్యోతి

చిప్పగిరి: స్థానిక కేజీబీవీలో జరిగిన అవకతవకలపై శనివారం ఏపీసీ విజయ జ్యోతి విచారణ చేపట్టారు. సిబ్బందిని, ఎస్‌ఓ సౌజన్యను, విద్యార్థినుల తల్లిదండ్రులను విచారించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని ఆమె తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. ఆమె వెంట జీసీడీఓ సునీత ఉన్నారు.

నాటుసారా స్థావరాలపై సెబ్ సోదాలు



నాటుసారా బట్టీలను ధ్వంసం చేస్తున్న సెబ్ అధికారులు

పత్తికొండ రూరల్: తుగ్గలి మండలం రోళ్లపాడు, ఎల్లమ్మగుట్ట తండాల్లోని నాటుసారా స్థావరాలపై సెబ్ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. కర్నూలు, అనంతపురం జిల్లాల సెబ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్లు వినోద్‌కుమార్, శ్రీరాం, సీఐ స్వర్ణలత తమ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. 3 సారా బట్టీలు, 2,300 లీటర్ల బెల్లం ఊట, 40 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. కాగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి రూ.30 వేల జరిమానా విధించినట్లు సెబ్ సీఐ స్వర్ణలత తెలిపారు.

ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన

వెల్దుర్తి(కృష్ణగిరి): స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఒకేషనల్ (వృత్తి విద్య) విద్యార్థులకు శనివారం ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లు (అభ్యసన, అనుభవ ధ్రువపత్రాలు) ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన అందించారు. కోఆర్డినేటర్లు సౌజన్య, రాజమ్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ పెద్దయ్యనాయుడు

హొళగుంద: గ్రామాల్లో శాంతభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ పెద్దయ్యనాయుడు హెచ్చరించారు. శనివారం రాత్రి ఆయన ముద్దటమాగి గ్రామంలో పాత నేరస్తులు, ఆయా కేసులో ఉన్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కోగిలతోటలో పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరిగే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒకరూ సహకరించాలని కోరారు.

నిఘా తీవ్రతరం

కృష్ణగిరి: అక్రమ మద్యం, డబ్బు రవాణాపై నిఘాను తీవ్రతరం చేసినట్లు వెల్దుర్తి సీఐ సురేశ్ కుమార్‌రెడ్డి తెలిపారు. హైవే 44పై మండల పరిధిలోని అమకతాడు టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టు వద్ద శనివారం ఆయన, ఫ్లయింగ్ స్క్వాడ్ రామస్వామి, వెల్దుర్తి ఎస్‌ఐ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రశాంత ఎన్నికలకు తగిన చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

- వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి



పెరవలిలో ప్రచారం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి

మద్దికెర: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో సర్పంచ్ కారుమంచి మల్లికార్జున, ఉపసర్పంచ్ ఆముదాల గోపాల్ రామలింగారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవీ రామయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి,



ఎరుకుల చెరువులో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణగిరి: మండల పరిధిలోని ఎరుకలచెరువు గ్రామంలో శనివారం ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సుభాషిణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ కురువ రామలక్ష్మి, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడుతో కలిసి ఇంటింటికి వెళ్లి కంగాటి శ్రీదేవిని గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఇవి కొనసాగాలంటే మరోసారి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని అందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ప్రహ్లాద, పరశురాముడు, వెంకట్రాముడు, సంజీవుడు, బ్రహ్మానందరెడ్డి, మాధవరావు, మహేశ్వరరెడ్డి, మధుసూధన్ రెడ్డి, జయరాం రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.



బొందిమడుగులలో ప్రచారం చేస్తున్న రమ్యరెడ్డి

తుగ్గలి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులు మధుసూదనరెడ్డి, రమ్యరెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ సంధ్య తదితరులు శనివారం లింగనేనిదొడ్డి, బొందిమడుగుల, నునుసరాళ్ల, నల్లగుండ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీదేవిని మరోసారి గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు గిడ్డయ్య, మునిరెడ్డి, ఈశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, నాగేశ్వరరావు, రామాంజి, మధు, శ్రీనివాసరెడ్డి, సుంకన్న పాల్గొన్నారు.



పత్తికొండలో ఓటు అభ్యర్థిస్తున్న నాగరత్నమ్మ, నాయకులు

పత్తికొండ రూరల్: పత్తికొండలో సర్పంచు కొమ్ము దీపిక, ఉప సర్పంచు కళావతి, పార్టీ నాయకులు కంగాటి వసంతమ్మ, శాంతిలతో కలిసి శనివారం రామక్రిష్టారెడ్డి నగర్‌లో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కంగాటి శ్రీదేవిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు పల్లెప్రతాప్‌రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, ఎంపీపీ నారాయణదాస్, నాయకులు సోమశేఖర్, టైలర్ రంగన్న, సుంకన్న, గణపతి, పాలబాషా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి



ఎల్లార్తిలో ఓట్లు అడుగుతున్న వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి

హొళగుంద: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే తాగు నీరు, రహదారుల సమస్యలు పరిష్కరిస్తానని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి అన్నారు. శనివారం ఆయన మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ, ఆమె భర్త కృష్ణమోహన్‌తో కలిసి ఎల్లార్తి, బీజీ హళ్లి, చిన్నహ్యట, పెద్దహ్యట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను కలుసుకుని ఓటేయాలని కోరారు. జగనన్న మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఆమోద యోగ్యంగా ఉందని, ఇచ్చిన మాట తప్పేరకం జగనన్నకు లేదని అన్నారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ షఫీవుల్లా, నాయకులు ఈశా, శేషప్ప, దర్గన్న, గిరి, ఈరన్న, నర్సిరెడ్డి, వైకుంఠ, రాజశేఖర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రంగస్వామి, ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున, శివన్న, రమేశ్, ఆటో మల్లి, రవి, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, రమేశ్, మోహన్‌రాజు, గాది పాల్గొన్నారు.

దేవుడి సొమ్ము తిన్నోడు బాగు పడడు

దేవుడి సొమ్ము తిన్నోడెవడూ బాగు పడడని, మట్టి కొట్టుకుపోతారని విరూపాక్షి అన్నారు. ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలను మల్లికార్జున చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం విరుపాక్షి గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతూ ఎల్లార్తి దర్గాలకు ఆదాయం రూ.కోట్లలో వస్తున్నా అభివృద్ధి చేయడం లేదని, దేవుడి సొమ్ము తిన్నోడెవడు కూడా బాగు పడరని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భక్తుల ఆదాయంతో దర్గాల అభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



దర్గాను దర్శించుకుంటున్న విరూపాక్షి, మల్లికార్జునచౌదరి, పద్మజ, శశికళ తదితరులు

వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

దేవనకొండ: వైఎస్సార్‌సీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు వెంకటేష్ సూచించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలూరు గడ్డపై మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించి ఓటేయాలని ప్రజలను కోరాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాజారెడ్డి, మండల కో-కన్వీనర్ కబీర్‌దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఆలూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి స్టేట్ సిలబస్‌లో 500 మార్కులు, సెంట్రల్ సిలబస్‌లో 420 మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులు ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీటీ ఆలూరు ఏరియా కో-ఆర్డినేటర్ హనుమంతప్ప శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను మే 4వ తేదీలోపు స్థానిక ఉపాధ్యాయ నగర్‌లోని ఆర్డీటీ కార్యాలయంలో అందజేయాలన్నారు. మే 19న రాత పరీక్ష ఉంటుందన్నారు. పదవ తరగతి మార్కుల జాబితా, హాల్ టికెట్, స్టడీ సర్టిఫికెట్, రేషన్ కార్డు, కుల, ఆదాయం ధ్రువీకరణపత్రాలు, నాలుగు పాస్ ఫొటోలతో పాటు విద్యార్థి, తల్లిదండ్రుల ఆధార్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చేసిన మంచిని చెప్పి ఓట్లడగండి

- పార్టీ ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి

ఆలూరు: ఐదేళ్లలో చేసిన మంచిని వివరించి ప్రజలను ఓటు వేయాలని అడగాలని వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ కార్యాలయ ఆవరణంలో ఆలూరు మండల కన్వీనర్ ఈరన్న ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన విషయాన్ని వివరించి ఓట్లు అడగాలన్నారు. మంచి చేసి ఉంటేనే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరాలన్నారు. ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను, ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద, దేవనకొండ మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, ఎంపీపీలు మారయ్య, రంగమ్మ, శ్రీనివాసులు, మల్లికార్జున, షఫీఉల్లా, రామిరెడ్డి, ఓబులేశు, లోక్‌నాథ్, వీరేష్ కమ్మరచేడు మల్లికార్జునరెడ్డి, వీరభద్రా రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, బీసీ మాదన్న, తిక్కన్న, బుసినే చంద్రశేఖర్, మొహిద్దీన్, ఎంపీటీసీలు శ్రీధర్, దేవరాజ్, నాగమ్మ, ఎల్లమ్మ, నాగేంద్ర, తిప్పారెడ్డి, దేవనకొండ మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అరుణకుమార్, సోమశేఖర్, సోమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



ఇమాంఖాసింకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మిట్టమీది ఇమాం ఖాసిం, గొల్ల శ్రీను, శరభయ్య, ఎర్రమల, రాముడు, అన్వర్, మహేంద్ర, రామాంజి, పవన్, మధు, సూర్య, శేఖర్ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఆ పార్టీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కొసనాపల్లె, రామళ్లకోట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు సమీర్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సుంకన్న, కోఆప్షన్ మెంబర్ మాలిక్ బాషా, పార్టీ మండల కార్యదర్శి మాధవస్వామి, రాధా కృష్ణారెడ్డి, రామయ్య, శ్రీను, కృష్ణారెడ్డి, బత్తులరాముడు, బీటీ నాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్న అంటే ప్రజల్లో నమ్మకం



మేనిఫెస్టో ప్రతులను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పార్టీ నాయకులు

- ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండటౌన్: చేసేదే చెప్పడం, చెప్పిందే చేయడం జగనన్న నైజమని, జగనన్న అంటేనే ప్రజల్లో ఓ నమ్మకమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోను ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేసిన సందర్భంగా పత్తికొండలో పార్టీ నాయకులతో కలిసి మేనిఫెస్టో ప్రతులను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి 99 శాతం అమలు చేసిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు 600కు పైగా హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత బుట్టదాఖలు చేశారన్నారు. ఇప్పుడు కూడా చంద్రబాబు కూటమి పేరుతో అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇస్తున్నా ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. రాజకీయాలలో విశ్వసనీయత, విలువలకు పెద్ద పీట వేస్తున్న జగనన్నకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలన్నారు. జగనన్న రెండవసారి సీఎంను చేసుకునేందుకు రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, ఎంపీపీ నారాయణదాసు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, పార్టీ నాయకులు కంగాటి వాసంతి, భువన, లలితా రామచంద్ర, నలకదొడ్డి కృష్ణ, భాస్కర్‌నాయక్, బనగాని శ్రీనివాసులు, కారం నాగరాజు, బెస్త దేవన్న, రవిరెడ్డి, గణపతి పాల్గొన్నారు.

నివాళి

పత్తికొండటౌన్: మండలంలోని చిన్నహుల్తి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రమౌళి(64) శనివారం మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కోలుకోలేక మృతిచెందారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చిన్నహుల్తి గ్రామానికి వెళ్లి చంద్రమౌళి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

పరామర్శ

తుగ్గలి: విద్యుదాఘాతంతో తీవ్రగాయాలపాలై కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెండేకల్లు నరేష్‌రెడ్డిని శనివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆయన వైద్యులను కోరారు.

జూనియర్ కళాశాల మంజూరు

తుగ్గలి: మండల పరిధిలోని పెండేకల్లు రైల్వే జంక్షన్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందని ఎంఈఓలు మాలతి, రామవెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. 2024–25 విద్యా సంవత్సరం నుంచే ఎంపీసీ, బైపీసీ గ్రూపులతో అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. పెండేకల్లు రైల్వే జంక్షన్ జెడ్పీ ఉన్నత పాఠశాల పరిసర గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు పాఠశాల హెచ్‌ఎం ఎంకే నరేంద్రప్రసాద్‌ను సంప్రదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేద్దాం

ఆస్పరి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ నాయకుడు బుసినె వెంకటేష్ సూచించారు. శనివారం ఆస్పరిలో ముఖ్య నాయకలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీగా బీవీ రామయ్యను, ఎమ్మెల్యేగా విరూపాక్షిని గెలిపించాలని కోరాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, నాయకులు మూలింటి రాఘవేంద్ర, కట్టెల గోవర్ధన, బసవరాజు, పెద్దయ్య, సుంకుర రామాంజనేయులు, దత్తాత్రేయరెడ్డి, కేశవరెడ్డి, శివ, లక్ష్మన్న, చిన్నాయప్ప, సుంకన్న పాల్గొన్నారు.

నేడు కంగాటి శ్రీదేవి ప్రచారం

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు సర్పంచ్ బురుజుల విజయుడు శనివారం తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

మూడు గ్రామాల్లో..

కృష్ణగిరి: మండల పరిధిలోని తెగదొడ్డి, లాల్‌మాన్‌పల్లె, పందిర్లపల్లె గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడు తెలిపారు.

ముగిసిన సాయిబన్న దాదా ఉరుసు

హొళగుంద: మండల కేంద్రంలోని సాయిబన్న దాదా ఉరుసు శనివారం జియారత్‌తో ముగిసింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

ప్రశాంతంగా బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష

వెల్దుర్తి(కృష్ణగిరి): బీసీ గురుకులాల 5వ తరగతి ప్రవేశపరీక్ష శనివారం స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకులం కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. 480 మందికి గానూ 48 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్, గురుకులం ప్రిన్సిపాల్ షభానాబేగం తెలిపారు.



మా నమ్మకం నువ్వే జగన్

ఎన్నికల మేనిఫెస్టోను వైఎస్సార్‌సీపీ విడుదల చేసింది. నవరత్నాలు ప్లస్ పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 2019 మేనిఫెస్టోలోని అంశాలను నెరవేర్చిన జగనన్నపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఆయన ఏది చెబితే అది కచ్చితంగా చేస్తారని, చేయలేని వాటిని చెప్పరని సామాన్యులు సైతం తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

–సాక్షి నెట్ వర్క్

రైతు భరోసా పెంపు సంతోషకరం



ఇప్పుడు ఇచ్చే సాగు పెట్టుబడి సాయాన్ని పెంచుతామని ప్రకటించడం సంతోషకరం. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పంట పెట్టుబడులకు పీఎం కిసాన్, రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 జమ అయ్యాయి. మళ్లీ ఇప్పుడు మేనిఫెస్టోలో రైతు భరోసాను కొనసాగిస్తూ రూ.2,500 పెంచుతూ ఏటా రూ.16వేలు ఇస్తానని జగనన్న చెప్పడం సంతోషంగా ఉంది.

– ఓబులేసు, రైతు, రామాపురం, తుగ్గలి

జగనన్నకు కృతజ్ఞతలు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సారి తన మేనిఫెస్టోలో టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపజేస్తానడం ఆనందంగా ఉంది. నాకు సొంతంగా టిప్పర్ ఉంది. డ్రైవర్‌గా నేనే ఉన్నాను. మాకు ఏడాదికి ప్రభుత్వం ఇచ్చే డబ్బు ఏదో ఒక విధంగా ఉపయోగపడుతుంది. ఆయనపై నమ్మకం ఉంది. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. – జాకీర్, టిప్పర్ డ్రైవర్, ఆస్పరి

చెప్పాడంటే చేస్తాడు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పరు. 2019లో మేనిఫెస్టో ప్రకారం మా గ్రామంలో ఇంటి స్థలాల కోసం 492 లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. 402 మందికి ఇంటి స్థలాలు మంజూరయ్యాయి. 2024 మేనిఫెస్టోలో పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వడం కొనసాగిస్తామని చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు మంజూరవుతాయి. సీఎం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా పూర్తి చేస్తారు. – తిక్కన్న, మొలగవల్లి

జగనన్నను గెలిపించుకుంటాం



మేనిఫెస్టోలో చేయూత కొనసాగిస్తాననడం, రైతు భరోసా రూ.2,500 పెంచడం, అమ్మ ఒడి రూ.2 వేలు పెంచడం సంతోషంగా ఉంది. జగనన్న చెప్పింది చేస్తాడన్న నమ్మకముంది. ఇతర పార్టీలు ఎన్ని చెప్పినా చేస్తారన్న నమ్మకం లేదు. సీఎం జగనన్నను గెలిపించుకోవాలనే మా కుటుంబమంతా ఎదురుచూస్తున్నాం.

– మిట్టమీది మహబూబ్‌బీ, రామళ్లకోట

రైతులకు మంచి జరుగుతుంది



'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా రైతు భరోసా క్రింద మాలాంటి రైతులకు అందించిన పెట్టుబడి సాయం ఎంతో ఉపయోగపడింది. ఇప్పుడు మరలా సీఎం జగన్‌మోహన్ రెడ్డి తన మేనిఫెస్టోలో రూ.13,500ల నుంచి రూ.16వేలకు రైతు భరోసా పథకం ఆర్థిక సాయం పెంచడం శుభ పరిణామం. గత టీడీపీ ప్రభుత్వంలో రుణమాఫీ ప్రకటించి రెండు విడతలు మాత్రమే కొంత చెల్లించి మొండి చేయి చూపారు. ఆ ప్రభుత్వాన్ని ఇక రైతులు ఏనాడూ నమ్మరు. ఈ జగనన్న ప్రభుత్వంలో అన్నదాతలకు అన్ని విధాలా భరోసా కల్పిస్తున్నారు. మా రైతులకు ప్రస్తుత మేనిఫెస్టో ద్వారా మరింత మంచి జరుగుతుంది.

– కురువ నరసింహుడు, ఎరుకుల చెరువు